ఆంధ్రప్రభ
చిత్తూరు | తిరుపతి
మంగళవారం | 3 నవంబర్ 2026 | పేజీ16

మురసు తుపానుపై అప్రమత్తం



సీఎం చంద్రబాబునాయుడుతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన కలెక్టర్, జేసీ

- లోతట్టు ప్రాంతాల ప్రజలకు ముందస్తుగా హెచ్చరికలు
- చెరువులు, కుంటల్లో నీటి నిల్వలపై నిరంతర పర్యవేక్షణ
- రహదారులపై పడిన చెట్లను వెంటనే తొలగించాలి
- విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు చర్యలు
- తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్

9 లో

విజేతలు ఎవరో?

వివరాలు4లో..

- నేడే మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్..
- ఫలితాలపై రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ
- తిరుపతి కార్పొరేషన్‌తో పాటు నాలుగు మున్సిపాలిటీల్లో ఓట్ల లెక్కింపు
- ఉదయం 8 గంటల నుంచి ప్రారంభం
- కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి
- స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు
- గెలుపుపై అభ్యర్థుల ధీమా..
- విజయోత్సవాలకు కూటమి నేతల సిద్ధం



తిరుపతి జిల్లాలో నేడు మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు జరగనుంది. తిరుపతి నగరపాలక సంస్థతో పాటు నాలుగు మున్సిపాలిటీల్లో కౌంటింగ్ నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుంది. ఎన్నికల ఫలితాలపై అభ్యర్థులు, రాజకీయ పార్టీల నాయకుల్లో ఉత్కంఠ నెలకొంది. తిరుపతి కార్పొరేషన్‌తో పాటు నాయుడుపేట, సూళ్లూరుపేట, వెంకటగిరి, పుత్తూరు మున్సిపాలిటీల్లో ఓట్ల లెక్కింపు జరగనుంది. ఇందుకోసం ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారు.

-తిరుపతి బ్యూరో, ఆంధ్రప్రభ



చిత్తూరులో సర్వం సిద్ధం

- ఏర్పాట్లు పూర్తి
- స్ట్రాంగ్ రూముల వద్ద భారీ భద్రత..
- నాలుగు కేంద్రాల్లో కౌంటింగ:
- సీసీ కెమెరాల నిఘా

చిత్తూరు జిల్లాలోని నాలుగు పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల ఓట్ల లెక్కింపునకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. చిత్తూరు నగరపాలక సంస్థ మేయర్, కార్పొరేటర్ స్థానాలతో పాటు పలమనేరు, కుప్పం మున్సిపాలిటీల చైర్మన్, కౌన్సిలర్ స్థానాలు, నగరి మున్సిపాలిటీలోని వార్డుల ఫలితాలు వెలువడనున్నాయి. ఇందుకు సంబంధించి కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశారు. ఓట్ల లెక్కింపు పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వెల్లడించారు. - చిత్తూరు, ఆంధ్రప్రభ బ్యూరో

మేనకూరులో మహా కుంభాభిషేక వేడుకలు

- నేటి నుంచి మూడు రోజులు ప్రత్యేక పూజలు
- రెండు వేల సంవత్సరాల చరిత్ర కలిగిన ఆలయంగా గుర్తింపు
- రూ 80 లక్షలతో నూతన ఆలయ నిర్మాణం
- గ్రామస్తుల ద్వారా రూ 8 లక్షలు దేవదాయ శాఖకు చెల్లింపు
- పురోహితులచే నేడు 35 విగ్రహాల ప్రతిష్ఠ

వివరాలు16లో..



రెండువేల సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ ఆనందవల్లి సమేత అగస్త్యేశ్వరస్వామి ఆలయ మహా కుంభాభిషేక వేడుకలు నాయుడుపేట మండలం మేనకూరు గ్రామంలో నేటి నుంచి మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా జరగనున్నాయి.

-నాయుడుపేట, ఆంధ్రప్రభ

జోరు వర్షంలోనూ తగ్గని
సొజన్యరెడ్డి జోరు



ప్రజలకు అభివాదం చేస్తున్న టీడీపీ జెడ్పీటీసీ అభ్యర్థి పెళ్లూరు సొజన్యరెడ్డి

-చిట్టమూరు, ఆంధ్రప్రభ

- ప్రజల బాధలు తెలుసుకుంటూ... బాధ్యతగా స్పందిస్తూ
- మండల ప్రజల ఆత్మబంధువుగా పెళ్లూరు సొజన్యరెడ్డి
- ఎన్నికల ప్రచారంలో అడుగడుగునా బ్రహ్మరథం
- సొజన్యమ్మా మిమ్మల్ని గెలిపించుకునే బాధ్యత మాదే అంటూ ప్రజా మద్దతు
- కుట్ర కుతంత్రాలకు దూరంగా.. ప్రజాబలంతో దూకుడుగా
- ఇంటింటికి వెళ్లి జడ్పీటీసీ ఎన్నికల్లో ఆదరించాలని సొజన్యరెడ్డి అభ్యర్థన
- వీరమహిళ విజయంతో చిట్టమూరు రాజకీయాల్లో సరికొత్త చరిత్ర

వివరాలు16లో..

గుడిపాల టీడీపీ అభ్యర్థికి ఆదరణ కరువేనా?

- **గెలుపుకోసం గట్టి పోటీ... ప్రత్యర్థికి కలిసివస్తున్న పరిణామాలు!**
- **ఎంపీటీసీ ఓట్లపైనే దృష్టి ... జెడ్పీటీసీ అభ్యర్థికి మద్దతు కోరని వైనం!**
- **ఓ వర్గంలో కొనసాగుతున్న అసంతృప్తి పార్టీ శ్రేణుల్లో చర్చ**

గుడిపాల, నవంబర్ 2 (ఆంధ్రప్రభ): ఎంపీటీసీ స్థానంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎన్నికల ప్రచారం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. అభ్యర్థి ఎంపిక సమయంలో చోటుచేసుకున్న పరిణామాలతో పాటు, ప్రచారంలో అనుసరిస్తున్న తీరు కూడా పార్టీ శ్రేణుల్లో అసంతృప్తికి కారణమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ ఎంపీటీసీ స్థానానికి టీడీపీ తరపున ఇద్దరు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, తొలుత ఒక అభ్యర్థికి పార్టీ బీ-ఫారం వస్తుందని ఆశలు పెట్టుకున్నప్పటికీ, చివరి నిమిషంలో మరో అభ్యర్థికి బీ-ఫారం కేటాయించినట్లు సమాచారం. దీంతో పార్టీలోని ఓ వర్గంలో తీవ్ర అసంతృప్తి నెలకొన్నట్లు తెలుస్తోంది. పార్టీతో సుదీర్ఘ అనుబంధం కలిగిన కుటుంబానికి టికెట్ దక్కకపోవడం, పార్టీ కోసం పనిచేసిన వారిని విస్మరించారనే భావన ఈ అసంతృప్తికి కారణమైనట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది.

ఎంపీటీసీ ఓట్లపైనే దృష్టి?

ఎన్నికల ప్రచారంలో టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి వ్యవహరిస్తున్న తీరు మరో చర్చకు దారితీస్తోంది. ఆమె తన ప్రచారాన్ని ప్రత్యేకంగా నిర్వహిస్తూ, ఓటర్లు తనకు ఒక్క ఓటు వేస్తే చాలన్నట్లుగా ఎంపీటీసీ స్థానానికే ఓటు వేయాలని కోరుతున్నట్లు తెలుస్తోంది. అయితే అదే పార్టీ తరపున పోటీలో ఉన్న జెడ్పీటీసీ అభ్యర్థికి కూడా ఓటు వేయాలని, ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని తన ప్రచారంలో ప్రస్తావించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. పార్టీ తరపున ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల్లో అభ్యర్థులు పోటీలో ఉన్నప్పటికీ, ఇద్దరికీ కలిపి మద్దతు కోరాల్సిన సమయంలో ఎంపీటీసీ ఓట్లపైనే ప్రత్యేక దృష్టి సారిస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ వ్యవహారం ఇప్పటికే అసంతృప్తితో ఉన్న ఓ వర్గంలో మరింత అసంతృప్తికి కారణమవుతున్నట్లు సమాచారం.

ఉమ్మడి అభ్యర్థులకు సహకారం అందేనా?

టికెట్ కేటాయింపుతో ఏర్పడిన అసంతృప్తి కొనసాగుతుండగా, ప్రచారంలో చోటు చేసుకుంటున్న పరిణామాలు ఆ వర్గం అసంతృప్తిని మరింత పెంచినట్లు తెలుస్తోంది. సదరు వర్గం పార్టీ అభ్యర్థులకు సహకరించాలని కోరినా, అందుకు వారు సుముఖంగా లేరనే చర్చ స్థానికంగా వినిపిస్తోంది. పార్టీ నాయకత్వం అసంతృప్తిని చక్కదిద్ది శ్రేణులను ఏకతాటిపైకి తీసుకురాగలదా? ఎంపీటీసీ, జెడ్పీటీసీ అభ్యర్థుల మధ్య ప్రచార సమన్వయం ఏర్పడుతుందా? ఉమ్మడి అభ్యర్థులకు పార్టీ శ్రేణుల నుంచి సంపూర్ణ సహకారం లభిస్తుందా? అన్న ప్రశ్నలు గుడిపాల రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ పరిణామాలు ఎన్నికల ప్రచారంపై ఎలాంటి ప్రభావం చూపుతాయో వేచి చూడాల్సి ఉంది.

నేడే మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్

- **ప్రక్రియ సిద్ధం చేసిన అధికారులు**
- **ఓటరు తీర్పు కోసం వేచి చూస్తున్న అభ్యర్థులు**

నగరి, నవంబరు 2 (ఆంధ్రప్రభ) : నగరి, పుత్తూరు మున్సిపాలిటీల ఎన్నికల కౌంటింగ్‌కు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మంగళవారం జరగనున్న ఓట్ల లెక్కింపుతో అభ్యర్థుల భవితవ్యం తేలనుంది. గెలుపుపై ధీమాతో ఉన్న అభ్యర్థులు, ఓటరు తీర్పు కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కుల సమీకరణాలు, ప్రాంతీయత, బంధువర్గం, పార్టీ బలం, నగదు పంపిణీ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని తమ విజయావకాశాలపై అభ్యర్థులు అంచనాలు వేసుకుంటున్నారు. అయితే ఓటరు ఎవరికి పట్టం కట్టారనే విషయం కౌంటింగ్‌తో స్పష్టం కానుంది. పుత్తూరులోని సిద్ధార్థ కళాశాల నగరి, పుత్తూరు మున్సిపాలిటీల ఓట్ల లెక్కింపునకు వేదికగా మారింది. ఇప్పటికే నగరి, పుత్తూరు మున్సిపల్ కమిషనర్లు కౌంటింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేశారు. ఏఎస్పీ, డీఎస్పీల పర్యవేక్షణలో కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఎలాంటి అవకతవకలకు తావులేకుండా, పారదర్శకంగా, పూర్తి భద్రత నడుమ ఓట్ల లెక్కింపు నిర్వహించాలని అభ్యర్థులు కోరుతున్నారు. కౌంటింగ్ ఫలితాలపై అభ్యర్థులతో పాటు ప్రజల్లోనూ తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

కౌంటింగ్ ఏర్పాట్ల వివరాలు

మున్సిపాలిటీ	వార్డులు	టేబుళ్లు	రౌండ్లు
నగరి	36	20	2
పుత్తూరు	36	20	2

ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఒక్కో టేబుల్‌కు ఒక సూపర్ వైజర్, ఇద్దరు అసిస్టెంట్లు ఏర్పాటుచేశారు. ఒక్కో అభ్యర్థి నుండి ఒక్కో ఏజెంట్ ఉంటారు. మధ్యాహ్నం లోపు గెలుపొందిన అభ్యర్థుల వివరాలు తెలియనున్నాయి.

పలమనేరు మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌కు సర్వం సిద్ధం

- **30 టేబుళ్లు ఏర్పాటు...**
- **ఐదు రౌండ్లలో ఓట్ల లెక్కింపు పూర్తి**

పలమనేరు, నవంబరు 02 (ఆంధ్రప్రభ): పలమనేరు పురపాలక సంఘ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల 3వ తేదీ మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కానున్నట్లు మున్సిపల్ కమిషనర్ కె.లోకేశ్వర వర్మ సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు మొత్తం 30 టేబుళ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో వార్డు సభ్యుల ఓట్ల లెక్కింపు కోసం 15 టేబుళ్లు, మున్సిపల్ చైర్‌పర్సన్ ఓట్ల లెక్కింపు కోసం 15 టేబుళ్లు, పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు కోసం రెండు టేబుళ్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మొత్తం ఐదు రౌండ్లలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు వివరించారు. కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించేందుకు పోటీలో ఉన్న అభ్యర్థి లేదా వారి తరపున ఒక ఏజెంట్‌కు మాత్రమే అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. చైర్‌పర్సన్ ఓట్ల లెక్కింపు విషయంలో అభ్యర్థితో పాటు 15 టేబుళ్లకు ఒక్కొక్కరి చొప్పున ఏజెంట్లను అనుమతించనున్నట్లు తెలిపారు. కౌంటింగ్ హాలులోకి సెల్‌ఫోన్లు, ఇతర అభ్యంతరకర వస్తువులను తీసుకెళ్లేందుకు అనుమతి లేదని పేర్కొన్నారు. కౌంటింగ్ హాలు నుంచి ఒకసారి బయటకు వెళ్లిన వ్యక్తులను తిరిగి లోపలికి అనుమతించబోమని స్పష్టం చేశారు. ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కమిషనర్ వెల్లడించారు.

వృద్ధురాలిపై అపరచితురాలు దాడి

- **బంగారు నగలతో ఉడాయింపు**

పెద్దపంజాణి, నవంబర్ 2 (ఆంధ్రప్రభ): ఇంట్లో ఒంటరిగా ఉన్న ఓ వృద్ధురాలిపై వేకువజామున ఓ గుర్తు తెలియని అపరిచితురాలు సుత్తితో దాడి చేసి వృద్ధురాలి వద్దనున్న బంగారు నగలు దోచుకుని ఉడాయించిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది .స్థానికులు ,పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా ...మండలంలోని గురువిరెడ్డిపల్లిలో దొరస్వామి భార్య జ్ఞానమ్మ (75) ఊరి చివరన ఒంటరిగా ఉంటోంది. ఈమె కుమారుడు వృత్యా రీత్యా బయట ప్రాంతంలో ఉన్నాడు .భర్త చనిపోవడంతో జ్ఞానమ్మ ఇంటి వద్దే ఒంటరిగా ఉంటోంది సోమవారం వేకువ జామున ఓ గుర్తు తెలియని మహిళ జ్ఞానమ్మ ఇంటివద్దకు వచ్చి పసుపుకొమ్ములు కావాలంటూ తలుపు తట్టింది.దీంతో జ్ఞానమ్మ తన పేరు పెట్టి పిలవడంతో తలుపు తెరవగా ఒక్కసారిగా గుర్తు తెలియని మహిళ సుత్తితో జ్ఞానమ్మ పై దాడి చేసింది.అంతరం జ్ఞానమ్మ స్పృహ కోల్పోయింది.గుర్తు తెలియని మహిళ జ్ఞానమ్మ చెవులకు ధరించిన బంగారు కమ్మలు, మాటేలు, నల్లపూసల గొలుసు లూటీ చేసి పరారయ్యిందన్నారు. కొంత సేపటి తరువాత స్పృహలోకి వచ్చిన జ్ఞానమ్మ గట్టిగా కేకలు వేసింది. ఇది గమనించిన స్థానికులు జ్ఞానమ్మ ఇంటి వద్దకు రాగా జరిగిన విషయాన్ని జ్ఞానమ్మ గ్రామస్థులకు తెలిపింది.ఈ మేరకు గ్రామస్థులతో కలిసి జ్ఞానమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది.



గాయపడిన వృద్ధురాలు జ్ఞానమ్మ

పారా మెడికల్ డిప్లమా కోర్సులకు చివరి విడత కౌన్సెలింగ్

- **మిగిలిన ఆరు సీట్ల భర్తీకి నవంబర్ 10న ఇంటర్వ్యూలు**
- **ఎస్వీఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ రవిప్రభ**

తిరుపతి హెల్త్, నవంబర్ 2(ఆంధ్రప్రభ): ఎస్వీ వైద్య కళాశాలలో అలైడ్ హెల్త్ సైన్స్ ప్రొఫెషనల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డిప్లమా పారామెడికల్ కోర్సుల్లో మిగిలిన సీట్ల భర్తీకి చివరి విడత కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రవి ప్రభు తెలిపారు.డిప్లమా ఇన్ మెడికల్ లేబొరేటరీ టెక్నాలజీ కోర్సులో ప్రస్తుతం ఆరు సీట్లు ఖాళీగా ఉన్నాయని వెల్లడించారు. ఈ సీట్ల భర్తీ కోసం నవంబర్ 10వ తేదీన కౌన్సెలింగ్, ఇంటర్వ్యూలు నిర్వహించను న్నట్లు పేర్కొన్నారు. గతంలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులతో పాటు కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికి కూడా మెరిట్ ఆధారంగా ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని తెలిపారు. కొత్తగా దరఖాస్తు చేసుకోవడానికి నవంబర్ 7వ తేదీ చివరి గడువుగా నిర్ణయించినట్లు వివరించారు. కోర్సులో ప్రవేశాలు పొందాలనుకునే అభ్యర్థులు మరిన్ని వివరాల కోసం 9440879943 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ సందర్భంగా అలైడ్ హెల్త్ సైన్స్ ప్రొఫెషనల్ కౌన్సిల్ పారామెడికల్ కోర్సుల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. మాధవీలత, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ పద్మజ, ఆఫీస్ మేనేజర్ రేణుక, పారామెడికల్ కోర్సు ఇన్‌చార్జి నీలారాణి, పీఆర్వో వీర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్వీఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ రవిప్రభు

దీపావళి సందర్భంగా స్కిమ్స్‌లో ఉచిత అల్ట్రా సౌండ్ పరీక్షలు రద్దు

- **నవంబర్ 15 నుంచి యథావిధిగా కొనసాగింపు**

తిరుపతి హెల్త్, నవంబర్ 2 (ఆంధ్రప్రభ): దీపావళి పండుగ సందర్భంగా ఈ నెల 8వ తేదీ ఆదివారం స్విమ్స్‌లో గర్భిణులకు నిర్వహించే ఉచిత అల్ట్రాసౌండ్ (అబ్‌స్టెట్రిక్) స్కానింగ్ పరీక్షలను రద్దు చేసినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ తెలిపారు.శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) రేడియాలజీ విభాగం ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం గర్భిణులకు ఉచితంగా అల్ట్రాసౌండ్ స్కానింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. అయితే దీపావళి పండుగ సెలవు కారణంగా నవంబర్ 8న ఈ సేవలు అందుబాటులో ఉండవని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నవంబర్ 15వ తేదీ ఆదివారం నుంచి ఉచిత అల్ట్రాసౌండ్ స్కానింగ్ పరీక్షలు యథావిధిగా కొనసాగుతాయని వెల్లడించారు. గర్భిణులు ఈ విషయాన్ని గమనించి, తదుపరి ఆదివారం నుంచి పరీక్షల కోసం స్విమ్స్ రేడియాలజీ విభాగాన్ని సంప్రదించాలని సూచించారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా
Bank of Baroda
తిరుమల బ్రాంచ్, ఫోన్: 9154 285 337
మేదరమిట్ట, తిరుమల, తిరుపతి జిల్లా

స్థిరాస్తుల విక్రయము కొరకు అమ్మకం ప్రకటన

అనుబంధం- IV-A [నిబంధన 6 (2) & 8 (6)కి చూడండి]

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం, 2002తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2)&8(6) నిబంధనలు క్రింద చర/స్థిరాస్తులు విక్రయం కొరకు అమ్మకం ప్రకటన.

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులకు తెలియజేయునది ఏమనగా దిగువ వివరించబడిన స్థిరాస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా/హార్డ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా అధీకృత అధికారి (సెక్యూర్డ్ క్రెడిటార్) వారిచే స్వాధీనము చేసుకొనబడిన దిగువ పేర్కొన్న ఖాతాల యొక్క బకాయి సొమ్ము రాబట్టుకొనే నిమిత్తం స్థిరాస్తులను **"అక్కడ ఏమి ఉన్నదో అదే"** మరియు **"ఏదైతే ఉన్నదో అదే"** ప్రాతిపదికన అమ్మకం జరుపబడును.

ఋణగ్రహీత: 1. శ్రీ వంగల విజయ భాస్కర్ రెడ్డి,
ఫ్లాట్ నెం.201, సిపిఆర్ హిల్ రిడ్జ్, లీలామహల్ దగ్గర, పద్మా నగర్, తిరుపతి-517501
సహ-ఋణగ్రహీత: 2) శ్రీమతి వంగల విజయ సుజాత రెడ్డి
ఫ్లాట్ నెం.201, సిపిఆర్ హిల్ రిడ్జ్, లీలామహల్ దగ్గర, పద్మా నగర్, తిరుపతి-517501

స్థిరాస్తుల వివరములు:

షెడ్యూల్-ఏ: తిరుపతి జిల్లా, తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా, తిరుపతి సబ్ జిల్లా, తిరుపతి అర్బన్ మండలం, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, గతంలో నెం.9 తంబువానిగుంట గ్రామ ఖాతా, ఇప్పుడు అక్కారంపల్లి గ్రామ ఖాతా, రెవెన్యూ సర్వే నెం.5/2, 5/3, 5/4, 5/5A, 5/6A తిరుపతి టౌన్, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, వార్డ్ నెం.18, మధురా నగర్ నివాస ప్రాంతం, డోర్ నెం.18-8-43E. 18-4-43F, 18-4-43G మరియు 18-8-40/Aతో గల ఇళ్లను కూల్చివేసిన తర్వాత ఏర్పడిన స్థలంనందు "CPR బొలిగల హోమ్స్" పేరుతో కొత్తగా నిర్మించిన అపార్ట్‌మెంట్ క్రింది కొలతలు&హద్దులతో కలదు.

ఐటమ్ నెం.1 కొలతలు: ఉత్తర దిశలో తూర్పు-పడమర:283అ.లు (86.315 మీటర్లు), దక్షిణ దిశలో తూర్పు-పడమర:293 1/4అ. (89.441 మీ.) తూర్పు దిశలో ఉత్తర-దక్షిణం:159 1/4అ.(47.122మీ.)పడమరదిశలో ఉత్తర-దక్షిణం:162.2అ. (49.4588 మీ.) మొత్తం విస్తీర్ణం: 46316.09చ.అ. లేదా 5,146.23 చ.గజాల ఖాళీ స్థలం.

హద్దులు: తూర్పు: మున్సిపల్ రోడ్డు, **పడమర:** బి.గుణశేఖర్ మరియు ఇతరులకు చెందిన స్థలం, **ఉత్తరం:** 20 అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** కోల రెడ్డెప్పకు చెందిన స్థలం

ఐటమ్ నెం.2 కొలతలు: తూర్పు-పడమర:23అ.(7.015మీటర్లు), ఉత్తర-దక్షిణం:1391/2 అ.(42.547 మీటర్లు) మొత్తం విస్తీర్ణం:3208.50చ.అ. లేదా 356.50చ.గజాల ఖాళీ స్థలం. ఐటమ్ నెం.1 మరియు ఐటమ్ నెం.2 కలిపి 49,524.59చ.అ. లేదా 5,502.73చ.గజాలు (TUDA మరియు మున్సిపల్ కార్పొరేషన్ అనుమతించిన రోడ్డు విస్తరణ పనులన్నీ పూర్తయ్యాక 4,873.73 చ.గజాలు)

హద్దులు: తూర్పు: ఐటమ్-1, **పడమర:**బి.గుణశేఖర్ & ఇతరులు అమ్మిన స్థలం, **ఉత్తరం:** బి.గుణశేఖర్ & ఇతరులకు చెందిన స్థలం, **దక్షిణం:** బి.గుణశేఖర్&ఇతరులు అమ్మిన స్థలం

షెడ్యూల్-బి: షెడ్యూల్-ఎ ప్రాంగణంలో,తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ అనుమతించిన రోడ్డు విస్తరణ పూర్తయ్యాక, 4873.73చ.గ.లో 71 చ.గ.విస్తీర్ణంలో అవిభక్త వాటా, CPR హిల్ రిడ్జ్ అపార్ట్‌మెంట్ హోమ్స్" బ్రోచర్‌లో పేర్కొన CPR బొలిగల హోమ్స్ లో ఫ్లాట్‌కు సంబంధించిన ఉమ్మడి ప్రాంతాలు,సౌకర్యాలు మొదలైనవాటిని అనుభవించే హక్కుతో కలదు

షెడ్యూల్-సి: DAGPA ప్రకారం ఫ్లాట్ నెం.201(TUDA మరియు తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఆమోదం ప్రకారం ఫ్లాట్ నెం.215),CPR హిల్ రిడ్జ్ అపార్ట్‌మెంట్ హోమ్స్ బ్రోచర్‌లో పేర్కొనబడిన CPR బొలిగల హోమ్స్ 2వఅంతస్తు, తిరుపతి మున్సిపల్ అసెస్‌మెంట్ నెం.1012066165, D.No.18-8-43/E/201,ఫ్లాట్ నెం.201, ప్లింత్ మరియు అపార్ట్‌మెంట్‌లో ఉమ్మడి ప్రాంతంతో సహా 1555చ.అ.ల విస్తీర్ణం కలిగి ఉంది. ఇది CPR హిల్ రిడ్జ్ అపార్ట్‌మెంట్ బ్రోచర్‌లో CPR బొలిగల హోమ్స్ అని పేర్కొనబడింది,తలుపులు,డోర్ ఫ్రేమ్‌లు,కిటికీలు, వెంటిలేటర్లు, ప్రస్తుత సర్వీస్ నెం.5534100157814,ఉమ్మడి హక్కులు, కార్ పార్కింగ్, ఉమ్మడి ప్రాంతంలో హక్కు స్టిల్ట్ ఫ్లోర్‌లో ఈ ఫ్లాట్‌లో నడవ, మెట్ల మార్గం, బోర్‌వెల్, ఓవర్ హెడ్ వాటర్‌ట్యాంక్, నీటి సరఫరా,లిఫ్ట్,ఉమ్మడి నడవతో పాటు పార్కింగ్ ప్రాంతంతో కలదు

ఫ్లాట్ హద్దులు: తూర్పు: ఆరుబయట, **పడమర:** ఉమ్మడి కారిడార్, **ఉత్తరం:** ఆరుబయట, **దక్షిణం:** ఆరుబయట. ఈ ఆస్తి **శ్రీమతి వంగల విజయసుజాత రెడ్డి** పేరున రిజిస్టర్ చేయబడింది.

రిజర్వు ధర: రూ.73,98,900/- ధరావతు: రూ.7,39,890/- బిడ్ ఇంక్రిమెంట్ ధర: రూ.25,000/-

బకాయి:రూ.75,11,926/- దీనికి 08-09-2025 నుండి వర్తించే చట్టపరమైన ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు అదనం.

ఈ-వేలం తేది & సమయం: 05-12-2026 మ॥ గం.02-00 ల నుండి సా॥ గం.06-00 ల వరకు

స్వాధీన స్థితి: లాంఛనాత్మకం

ఆస్తి తనిఖీ: తేది.03-11-2026 నుండి 04-12-2026 వరకు ఉ॥10:30 నుండి సా॥04:30 మధ్య

వేలం యొక్క వివరణాత్మక నిబంధనలు&షరతుల కోసం, **https://www.bankofbaroda.in/e-auction & ఆన్‌లైన్ వేలం పోర్టల్ https://baanknet.com** వెబ్‌సైట్ లింక్‌ని సందర్శించండి.

తేది:02-11-2026,ప్రదేశం: తిరుమల సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా